అన్నిరకాల వడ్లకు బోనస్ ఇవ్వాల్సిందే

హైదరాబాద్, మే 16(నమస్తే తెలంగాణ): అన్ని రకాల వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిం ది. సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సుదర్శన్‌రావు, సాగర్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం కేవలం సన్నవడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని చెప్పినట్టు ప్రచారం జరుగుతున్నదని, దీనిపై స్పష్టమైన ప్రకటన విడుదల చేయాలని కోరారు. బోనస్ చెల్లించని పక్షంలో రైతాంగాన్ని కూడగట్టి పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో వడ్లకు క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ఇస్తామని ప్రకటించిందని, కానీ ఇప్పుడు కేవలం సన్న వడ్లకు మాత్రమే ఇస్తామనడం విడ్డూరంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు 80శాతం దొడ్డు వడ్లను పండిస్తే కేవలం 20శాతం మాత్రమే సన్న వడ్లను పండిస్తారని తెలిపారు.

జీవన్‌రెడ్డి మాల్‌ను స్వాధీనం చేసుకున్న ఆర్టీసీ

హైదరాబాద్, మే 16 (నమస్తే తెలంగాణ): నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలో విష్ణుజిత్ ఇన్ఫ్రా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థతో చేసుకున్న అద్దె ఒప్పందాన్ని టీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం రద్దు చేసింది. బకాయిలు చెల్లించనందున హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపింది. ఆర్మూర్ బస్‌స్టేషన్ సమీపంలోని ఆర్టీసీ స్థలంలో ఉన్న జీవన్‌రెడ్డి మాల్ అండ్ మల్టీప్లెక్స్ భవనాన్ని గురువారం సాయంత్రం ఆర్టీసీ స్వాధీనం చేసుకున్నది. ఆర్టీసీకి చెందిన 7059 చదరపు గజాల భూమిని 33 ఏండ్లకు విష్ణుజిత్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ కంపెనీ బిల్ట్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్ (బీవోటీ) కింద 2013 జూన్ 1న లీజుకు తీసుకున్నది. 2017లో ఈ కంపెనీని మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సతీమణి రజితారెడ్డి టేకోవర్ చేసుకొని.. షాపింగ్ మాల్‌కు జీవన్‌రెడ్డి మాల్ అండ్ మల్టీప్లెక్స్‌గా పేరు పెట్టారు. థర్డ్ పార్టీలకు అందులోని స్టాళ్లను లీజుకు ఇచ్చారు. ఒప్పందం ప్రకారం ఆ కంపెనీ సకాలంలో అద్దె చెల్లించలేదు. నిరుడు అక్టోబర్ వరకు సంస్థకు రూ.8.65 కోట్ల బకాయి పడింది. నోటీసులు జారీ చేయడంతో అక్టోబర్‌లో రూ.1.50 కోట్లను ఆ కంపెనీ చెల్లించింది. ఆ తర్వాత షోకాజ్ నోటీసులు పంపించడంతో నిరుడు డిసెంబర్‌లో విడతల వారీగా రూ.2.40 కోట్లను చెల్లించింది. షోకాజ్ నోటీసును సవాల్ చేస్తూ వారు హైకోర్టును ఆశ్రయించారు. టీఎస్ ఆర్టీసీకి బకాయిలు చెల్లించాలని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడంతో ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరిలో విడతల వారీగా రెండు కోట్లను చెల్లించారుఉ. ఇంకా రూ.2.51 కోట్ల అద్దె బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. బకాయిలన్నీ నెల రోజుల్లో చెల్లించాలని మార్చి 27న హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. బకాయిలు చెల్లించకుంటే నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ సంస్థను ఆదేశించింది. నెలరోజుల గడువు పూర్తయినా మొత్తం బకాయిలను ఆ కంపెనీ చెల్లించలేదు.

రేవంత్ అండతోనే దాడులు

- పేట్రేగిపోతున్న కాంగ్రెస్ గూండాలు
- గులాబీ శ్రేణులపై యథేచ్ఛగా దాడులు
- సీఎం సొంత జిల్లాలోనే దౌర్జన్యాలు
- బీరం, గువ్వలకు గన్‌మెన్ కేటాయించాలి
- నిందితులపై పీడీయాక్ట్ ప్రయోగించాలి
- డీజీపీకి బీఆర్ఎస్ నేత ఆర్ఎస్పీ వినతి

డీజీపీకి ఇచ్చిన వినతిపత్రాన్ని చూపుతున్న బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, చిత్రంలో మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి

హైదరాబాద్, మే 16 (నమస్తే తెలంగాణ): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అండతోనే బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ గూండాలు దాడులకు తెగబడుతున్నారని బీఆర్ఎస్ నేత డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ విమర్శించారు. సీఎం సొంత జిల్లాలోనే ఇలా జరగడం ఘోరమని ఆగ్రహం వ్యక్తంచేశారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని అచ్చంపేట, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్ ప్రాంతాల్లో రాజకీయ కక్షతో బీఆర్ఎస్ కార్యకర్తలపై మరణాయుధాలతో దాడిచేసి, తీవ్రంగా గాయపరిచిన ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దాడులకు తెగబడుతున్న కాంగ్రెస్ గూండాలపై వెంటనే పీడీయాక్ట్ నమోదు చేయాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, మర్రి జనార్దన్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డితో కలిసి డీజీపీ రవిగుప్తాకు గురువారం వినతిపత్రం సమర్పించారు. మాజీ ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, బీరం హర్షవర్ధన్‌రెడ్డికి గన్‌మెన్ కేటాయించాలని ఆర్ఎస్ ప్రవీణ్ విన్నవించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గమైన అచ్చంపేటలో బీఆర్ఎస్ కౌన్సిలర్ సుంకరి నిర్మలాబాలరాజు ఇంటిపై మరణాయుధాలతో దాడి చేసి, హత్యాయత్నం చేసిన నిందితులను అరెస్టు చేయడంలో పోలీసులు విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు దారుణంగా ఉన్నాయని విమర్శించారు. అధికార పార్టీ నాయకులు బీఆర్ఎస్ నాయకులపై వరుస దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వంగూరులో పోలింగ్ రోజున బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడులు చేసినా పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారని ఆరోపించారు. కాంగ్రెస్ గూండాలతో బీఆర్ఎస్ నేతలకు ప్రాణహాని ఉన్నదని, వారికి రక్షణ కల్పించాలని డీజీపీని కోరామని చెప్పారు. నయీం లాంటి ముఠాలను మళ్లీ పెంచిపోషిస్తున్నారని, అవన్నీ ఒక్కొక్కటిగా బయటికొస్తున్నాయని తెలిపారు. అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆధీనంలో ఆ ముఠాలు ఆశ్రయం పొందుతున్నాయని ఆరోపించారు.

జూపల్లికో న్యాయం.. క్రిశాంక్‌కు మరో న్యాయమా?

కొల్లాపూర్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రోద్బలంతో బీఆర్ఎస్ నాయకులపై దాడులకు తెగబడుతున్నారని ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ సోషల్ మీడియా పోస్ట్‌పై పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి అక్రమ కేసులు నమోదు చేసి జైల్లో వేశారని మండిపడ్డారు. నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి స్వగ్రామంలో బీఆర్ఎస్ నేతలపై దాడులు జరుగుతాయని ఎస్పీకి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని తెలిపారు. మంత్రికో న్యాయం? క్రిశాంక్‌కు మరో న్యాయమా? అని ప్రశ్నించారు. గువ్వల బాలరాజుకు, తనకు ప్రాణహాని ఉన్నదని, తమకు రక్షణ కల్పించాలని డీజీపీని కోరినట్టు బీరం హర్షవర్ధన్‌రెడ్డి తెలిపారు.

రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచుదాం

మొదటిపేజీ తరువాయి...

ప్రభుత్వం భూముల విలువను, రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచిందని చెప్పారు. ఇప్పటికీ చాలాచోట్ల భూముల మార్కెట్ విలువకు, క్రయ విక్రయ ధరలకు భారీ తేడా ఉన్నదని తెలిపారు. నిబంధనల ప్రకారం ఏడాదికోసారి భూముల మార్కెట్ విలువను సవరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ధరల సవరణకు చర్యలు చేపట్టాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఏయే ప్రాంతాల్లో ధరలను సవరించాలి? వ్యవసాయ భూములు, ఖాళీస్థలాలు, ప్లాట్లు, అపార్ట్‌మెంట్లలో.. వేటికి ఎంత సవరించాలి? అనేది శాస్త్రీయంగా నిర్ధారించాలని స్పష్టంచేశారు. రాష్ట్ర రాబడి పెంపుతోపాటు స్థిరాస్తి, నిర్మాణరంగాన్ని ప్రోత్సహించేందుకు వీలుగా భూముల మార్కెట్ ధరల సవరణ జరగాలని సూచించారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే స్టాంప్ డ్యూటీ ఎంత మేరకు ఉన్నది? దీనిని తగ్గించాలా? పెంచాలా? అని అధ్యయనం చేయాలని ఆదేశించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉద్యోగులను సర్దుబాటుచేయాలని ఆదేశించారు. చాలాచోట్ల అద్దెభవనాల్లో కార్యాలయాలు కొనసాగుతున్నాయని, దీంతో రిజిస్ట్రేషన్లకు వచ్చేవారు చెట్ల కింద నిలబడాల్సి వస్తున్నదని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సేకరించిన స్థలాలను గుర్తించి, కొన్నిచోట్ల అధునాతనంగా మాడల్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు నిర్మించాలని, అందుకు సన్నాహాలు చేయాలని సూచించారు.

సమన్వయంతో పనిచేయండి

గత ఏడాది ప్రభుత్వ ఖజానాకు వచ్చిన ఆదాయం ఆశాజనకంగా లేదని ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తంచేశారు. ఇకపై ప్రతి నెలా ఆదాయ పెంపును సమీక్షించుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర బడ్జెట్‌లో నిర్దేశించిన వార్షిక లక్ష్యాన్ని చేరుకునేందుకు కృషిచేయాలని సూచించారు. రాష్ట్ర ఆదాయం పెంచేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. అవినీతి, అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని, పన్నుల ఎగవేత లేకుండా కఠినచర్యలు చేపట్టాలని స్పష్టంచేశారు. వార్షిక లక్ష్యానికి అనుగుణంగా ఆదాయం పెంచేందుకు అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు. అవసరమైన సంస్కరణలు చేపట్టాలని, శాఖాపరమైన లొసుగులు లేకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలని ఆదేశించారు. జీఎస్టీ ఎగవేత లేకుండా చర్యలు చేపట్టాలని, జీఎస్టీ వసూళ్లు పెంచేందుకు పక్కాగా ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్, ఆడిటింగ్ జరగాలని సూచించారు. జీఎస్టీ ఎగవేతదారులు ఎంతటివారైనా ఉపేక్షించకుండా, నిక్కచ్చిగా పన్నులు వసూలు చేయాలని ఆదేశించారు. వాణిజ్య శాఖలో ఇంతకాలం జరిగిన పొరపాట్లు పునరావృతం కావద్దని హెచ్చరించారు. జీఎస్టీ రిటర్న్ పేరిట వెలుగులోకి వస్తున్న అవినీతికి తావు లేకుండా వ్యవహరించాలని చెప్పారు. గత ఆర్థిక సంవత్సరంలో ఎన్నికల సీజన్‌లో మద్యం అమ్మకాలు, విక్రయాలు ఎక్కువగా జరిగినా.. లక్ష్యానికి అనుగుణంగా ఆదాయం పెరగకపోవటానికి కారణాలపై సీఎం ఆరా తీశారు. అక్రమంగా మద్యం రవాణా, పన్ను ఎగవేత లేకుండా కట్టుదిట్టంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సామాన్యులకు, చిన్నచిన్న నిర్మాణాలకు ఇసుక కొరత రాకుండా చూడాలని చెప్పారు. ఇసుక ద్వారా వచ్చే ఆదాయం పెరగాలంటే అక్రమ రవాణాను, లీకేజీలను అరికట్టాలని ఆదేశించారు. సమావేశంలో మంత్రులు పొంగులేటి, జూ పల్లి కృష్ణారావు పాల్గొన్నారు.

రాష్ట్రంపై ఫ్యాక్షన్ పడగ!

- కాంగ్రెస్ రౌడీ రాజకీయాలు
- బీఆర్ఎస్‌ను బలహీనపరిచే కుట్ర
- మంత్రులు ఎమ్మెల్యేల ప్రోత్సాహం
- పేట్రేగిపోతున్న దుండగులు
- ప్రేక్షకపాత్ర వహిస్తున్న పోలీసులు

హైదరాబాద్, మే 16 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో రౌడీ రాజకీయానికి తెరలేచిందా? తెలంగాణలో ఫ్యాక్షన్ తరహా కక్షలు బుసకొడుతున్నాయా? అంటే జరుగుతున్న పరిణామాలు అవుననే అంటున్నాయి. రాష్ట్రంలో బలమైన ప్రతిపక్షాన్ని బలహీనం చేయాలని అధికార పక్షం ఎత్తులు వేస్తున్నది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లో మొదలైన దాడుల సంస్కృతిని మెల్లమెల్లగా రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు వ్యాప్తి చేస్తున్నది. తద్వారా రాష్ట్రంలోని బీఆర్ఎస్ శ్రేణులను తమ దారికి తెచ్చుకోవాలనే ఆలోచనతో కాంగ్రెస్ పార్టీ కార్యాచరణను అమలు చేస్తున్నట్టు జరుగుతున్న పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జెండా ఎగురవేయాలంటే క్షేత్రస్థాయిలో బలమైన బీఆర్ఎస్ క్యాడర్‌ను ఆ పార్టీ నుంచి లేకుండా చేయాలనే గట్టి ప్రయత్నాల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఉద్దేశపూర్వంగా ప్రోత్సహిస్తున్నదని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఈ క్రమంలోనే అధికారంలోకి వచ్చీరాగానే మంత్రు లు, ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ టార్గెట్‌గా కా ర్యాచరణ మొదలుపెట్టారు. 'మనం బలపడాలంటే వాళ్లు (బీఆర్ఎస్) బలహీనం కావాలి. ఏం చేస్తారో మీ ఇష్టం' అని వారి నియోజకవర్గాల్లోని కాంగ్రెస్ ముఖ్యనేతలను పురమాయించినట్టు సమాచారం. అన్ని జిల్లాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలే లక్ష్యంగా జరుగుతున్న దాడులకు ఆదేశాలే ప్రధాన కారణమని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

కొల్లాపూర్ ఘటనతో..

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని కొల్లాపూర్‌లో బీఆర్ఎస్‌లో చురుకైన కార్యకర్త మల్లేశ్‌యాదవ్‌ను భూతగాదాల ముసుగులో ఆ పార్టీ గూండాలే హతమార్చారని, తన భర్త మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన భార్య నిర్మల ఏకంగా డీజీపీని వేడుకున్నది. రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగిన తర్వాత తొలి రాజకీయ హత్యగా బీఆర్ఎస్ ఆరోపించింది. కొల్లాపూర్ ఉదంతంతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరింతగా రెచ్చిపోయారు. బీఆర్ఎస్ శ్రేణులను భయభ్రాంతులకు గురిచేయడం ద్వారా రాజకీయాలు చేయాలనే కార్యాచరణతో ముందుకు సాగుతున్నారని ఆ తర్వాత చోటుచేసుకుంటున్న వరు స ఘటనలే నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఉమ్మడి నల్లగొండ, కరీంనగర్, ఖమ్మం, వరంగల్ సహా అన్ని జిల్లాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో తమకు అడ్డుచెప్పున్న బీఆర్ఎస్ క్యాడర్‌ను నిలువరించడమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించుకొని అమలు చేస్తున్నారు.

పోలీసుల ప్రేక్షకపాత్ర

బీఆర్ఎస్ పార్టీని బలహీనపరచాలనే దురాలోచనతోనే కాంగ్రెస్ పార్టీ నాయకులు పథకం ప్రకారం పేట్రేగిపోతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అందుకు పోలీసులు తమ సంపూర్ణ సహకారాన్ని అధికార పార్టీకి అందిస్తున్న ఉదంతాలు ఉన్నాయి. గ్రామీణ ప్రాంతా ల్లో బీఆర్ఎస్ కార్యకర్తలకు ఎవరూ సహకరించొద్దని, ఒకవేళ సహకరిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయనే సంకేతాలను ఇచ్చే విధంగా కాంగ్రెస్ పార్టీ భయభ్రాంతులకు గురిచేస్తున్నది. నాగర్‌కర్నూల్ జిల్లాలో రత్నావత్ మంగమ్మ అనే బీఆర్ఎస్ మహిళా కార్యకర్త ఇంటిపైకి కాంగ్రెస్ గుంపు దాడికి దిగిన ఘటన రాష్ట్రంలో సంచలనం రేపింది. కామారెడ్డి జిల్లా భిక్కనూర్‌లో ఏకంగా పోలీస్‌స్టేషన్‌లో పోలీసుల ముందే బీఆర్ఎస్ కార్యకర్తపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి దిగారు. ఇలా అనేక చోట్ల తమ కండ్ల ముందే దాడులు జరుగుతున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బాధితుల పక్షాన నిలబడాల్సిన పోలీసులు బాధ్యతలను విస్మరించి అధికార పార్టీకి దాసోహమైపోతున్నారనే అపవాదును మూటగట్టుకుంటున్నారు. ఈ విషయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పోలీసులకు మెదక్ బహిరంగసభ ద్వారా హితవు పలికారు. రాజకీయాలతో పోలీసులకు ఏం పని.. మీ పని మీరు చే యండి. అధికారం ఎవరికీ శాశ్వతం కా దు. మేంపదేండ్లు అధికారంలో ఉన్నాం. మేమూ పోలీసులను అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేయాల్సి వస్తే కాంగ్రెస్‌లో ఒక్కరైనా ఉండేవారా? అని కేసీఆర్ ప్రశ్నించారు. తప్పుచేసిన వారిని చట్టప్రకారం శిక్షించాల్సిన పోలీసులు వారి ధర్మాన్ని నిర్వర్తించడం లేదని మండిపడ్డారు. కిందిస్థాయి పోలీసులకు డీజీపీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కోరారు. అధికారంతో యథేచ్ఛగా దందాలు చేసే నేతలను ప్రశ్నించే గులాబీ సైనికులపై దాడులకు పాల్పడుతున్న ఘటనలు అనేకం వెలుగుచూస్తున్నాయి.

BEFORE THE HON'BLE STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION, TELANGANA STATE, AT HYDERABAD
FIRST APPEAL NO. 283 OF 2021
IN
CC NO. 92 OF 2018
Between: M/s. Bharat Petroleum Corporation Limited and 2 others...Petitioner/ Appellant/ Opposite Party No.1, 2 and 4 Vs. (1) Ch Venkatesh ... Respondent/ Complainant (2) M/s. Nirmala Gas Agency ... Respondent (3) P No.3
NOTICE FOR APPEARANCE OF RESPONDENT/ COMPLAINANT
M/s. Bharat Petroleum Corporation Limited and 2 others have preferred this Appeal against the Order passed by the Hon'ble District Consumer Disputes Redressal Forum - Karimnagar, in CC No.84 of 2018. That after filing the said appeal notices were issued several times and the said notices to Respondent/ Complainant got returned as "Addressee left". The above Appeal came up for hearing on 19.03.2024 and the Hon'ble State Commission in the course of hearing directed the Appellants to give notice to Respondent/ Complainant by way of paper publication and the details of the Respondent/ Complainant are mentioned herein as follows: Ch Venkatesh, S/o. Papaiah Occ: Pvt Employee, H.No. 2-93, Seetharampur, Karimnagar District - 505001. Please take personal notice that I have therefore instructions to call upon you to Hon'ble State Commission, Hyderabad in FIRST APPEAL NO. 283 OF 2021 IN CC NO. 92 OF 2018, before the Hon'ble State Consumer Commission, Hyderabad on 27th May 2024 at 10.30 AM without fail and appear through counsel or in person. Please note that if you fail to comply with this notice the Hon'ble Commission will act you exparte and proceed with hearing. Date: 03.05.2024, Place: Hyderabad Vikram Chandra Puttapaga, Rep D Narendar Naik, Advocate for Appellants / Opp Party No.1, 2 & 4. Mob: 9160876539

BEFORE THE HON'BLE STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION, TELANGANA STATE, AT HYDERABAD
FIRST APPEAL NO. 280 OF 2021
IN
CC NO. 89 OF 2018
Between: M/s. Bharat Petroleum Corporation Limited and 2 others ...Appellant/ Opposite Party No. 1, 2 and 4 Vs. (1) N Ramakrishna ... Respondent/Complainant (2) M/s. Nirmala Gas Agency ... Respondent/O.P No.3
NOTICE FOR APPEARANCE OF RESPONDENT/ COMPLAINANT
M/s. Bharat Petroleum Corporation Limited and 2 others have preferred this Appeal against the Order passed by the Hon'ble District Consumer Disputes Redressal Forum - Karimnagar, in CC No. 84 of 2018. That after filing the said appeal notices were issued several times and the said notices to Respondent/ Complainant got returned as "Addressee left". The above Appeal came up for hearing on 19.03.2024 and the Hon'ble State Commission in the course of hearing directed the Appellants to give notice to Respondent/ Complainant by way of paper publication and the details of the Respondent/ Complainant are mentioned herein as follows: N Ramakrishna, H. No. 6-44, Laxmipur, Karimnagar, Karimnagar District - 505001. Please take personal notice that I have therefore instructions to call upon you to Hon'ble State Commission, Hyderabad in FIRST APPEAL NO. 280 OF 2021 IN CC NO. 89 OF 2018, before the Hon'ble State Consumer Commission, Hyderabad on 27th May 2024 at 10.30 AM without fail and appear through counsel or in person. Please note that if you fail to comply with this notice the Hon'ble Commission will act you exparte and proceed with hearing. Date: 03.05.2024, Place: Hyderabad Vikram Chandra Puttapaga, Rep D Narendar Naik, Advocate for Appellants / Opp Party No.1, 2 & 4. Mob: 9160876539

BEFORE THE HON'BLE STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION, TELANGANA STATE, AT HYDERABAD
FIRST APPEAL NO. 279 OF 2021
IN
CC NO. 87 OF 2018
Between: M/s. Bharat Petroleum Corporation Limited and 2 others ...Petitioner / Appellant/ Opposite Party No.1, 2 and 4 Vs. (1) Md. Shakire ... Respondent/ Complainant (2) M/s. Nirmala Gas Agency ... Respondent/O.P No.3
NOTICE FOR APPEARANCE OF RESPONDENT/ COMPLAINANT
M/s. Bharat Petroleum Corporation Limited and 2 others have preferred the Appeal against the Order passed by the Hon'ble District Consumer Disputes Redressal Forum - Karimnagar, in CC No. 84 of 2018. That after filing the said appeal notices were issued several times and the said notices to Respondent/ Complainant got returned as "Addressee left". The above Appeal came up for hearing on 19.03.2024 and the Hon'ble State Commission in the course of hearing directed the Appellants to give notice to Respondent/ Complainant by way of paper publication and the details of the Respondent/ Complainant are mentioned herein as follows: Md. Shakira, W/o. Azeez, H.No. 6-2-126, Hussainipura, Karimnagar, Karimnagar District - 505001. Please take personal notice that I have therefore instructions to call upon you to Hon'ble State Commission, Hyderabad in FIRST APPEAL NO. 279 OF 2021 IN CC NO. 87 OF 2018, before the Hon'ble State Consumer Commission, Hyderabad on 27th May 2024 at 10.30 AM without fail and appear through counsel or in person. Please note that if you fail to comply with this notice the Hon'ble Commission will act you exparte and proceed with hearing. Date: 03.05.2024, Place: Hyderabad Vikram Chandra Puttapaga, Rep D Narendar Naik, Advocate for Appellants / Opp Party No.1, 2 & 4. Mob: 9160876539.

BEFORE THE HON'BLE STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION, TELANGANA STATE, AT HYDERABAD
FIRST APPEAL NO. 276 OF 2021
IN
CC NO. 84 OF 2018
Between: M/s. Bharat Petroleum Corporation Limited and 2 others ... Petitioner / Appellant / Opposite Party No.1, 2 and 4 Vs. (1) N Ramakrishna ... Respondent / Complainant (2) M/s. Nirmala Gas Agency ... Respondent/O.P No.3
NOTICE FOR APPEARANCE OF RESPONDENT/ COMPLAINANT
M/s. Bharat Petroleum Corporation Limited and 2 others have preferred this Appeal against the Order passed by the Hon'ble District Consumer Disputes Redressal Forum - Karimnagar, in CC No.84 of 2018. That after filing the said appeal notices were issued several times and the said notices to Respondent/ Complainant got returned as "Addressee left". The above Appeal came up for hearing on 19.03.2024 and the Hon'ble State Commission in the course of hearing directed the Appellants to give notice to Respondent/ Complainant by way of paper publication and the details of the Respondent/ Complainant are mentioned herein as follows: B Renuka, W/o. Rajaiah, aged about 36 years, Occ: House wife, H.No. 2-10-860, Jyothinagar, Karimnagar District. Please take personal notice that I have therefore instructions to call upon you to Hon'ble State Commission, Hyderabad in FIRST APPEAL NO. 276 OF 2021 IN CC NO. 84 OF 2018, before the Hon'ble State Consumer Commission, Hyderabad on 27th May 2024, at 10.30 AM without fail and appear through counsel or in person. Please note that if you fail to comply with this notice the Hon'ble Commission will act you exparte and proceed with hearing. Date: 03.05.2024, Place: Hyderabad Vikram Chandra Puttapaga, Rep D Narendar Naik, Advocate for Appellants / Opp Party No.1, 2 & 4. Mob: 9160876539

BEFORE THE HON'BLE STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION, TELANGANA STATE, AT HYDERABAD
FIRST APPEAL NO. 289 OF 2021
IN
CC NO. 99 OF 2018
Between: M/s. Bharat Petroleum Corporation Limited and 2 others ... Petitioner/Appellant/ Opposite Party No.1, 2 and 4 Vs. (1) N Ram Mohan Rao ... Respondent/ Complainant (2) M/s. Nirmala Gas Agency ... Respondent/O.P No.3
NOTICE FOR APPEARANCE OF RESPONDENT/ COMPLAINANT
M/s. Bharat Petroleum Corporation Limited and 2 others have preferred the Appeal against the Order passed by the Hon'ble District Consumer Disputes Redressal Forum - Karimnagar, in CC No.84 of 2018. That after filing the said appeal notices were issued several times and the said notices to Respondent/ Complainant got returned as "Addressee left". The above Appeal came up for hearing on 19.03.2024 and the Hon'ble State Commission in the course of hearing directed the Appellants to give notice to Respondent/ Complainant by way of paper publication and the details of the Respondent/ Complainant are mentioned herein as follows: N Ram Mohan Rao, S/o. Rajeshem, Occ: Business, H.No.10-4-3/A, Varaboinagar, Arepalli, Karimnagar District - 505001. Please take personal notice that I have therefore instructions to call upon you to Hon'ble State Commission, Hyderabad in FIRST APPEAL NO. 289 OF 2021 IN CC NO. 99 OF 2018, before the Hon'ble State Consumer Commission, Hyderabad on 27th May 2024 at 10.30 AM without fail and appear through counsel or in person. Please note that if you fail to comply with this notice the Hon'ble Commission will act you exparte and proceed with hearing. Date: 03.05.2024, Place: Hyderabad Vikram Chandra Puttapaga, Rep D Narendar Naik, Advocate for Appellants/Opp Party No.1, 2 & 4. Mob: 9160876539.

BEFORE THE HON'BLE STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION, TELANGANA STATE, AT HYDERABAD
FIRST APPEAL NO. 250 OF 2021
IN
CC NO. 101 OF 2018
Between: M/s. Bharat Petroleum Corporation Limited and 2 others ... Petitioner / Appellant / Opposite Party No.1, 2 and 4 Vs. (1) Md Abduladdin ... Respondent/ Complainant (2) M/s. Nirmala Gas Agency ... Respondent/ O.P No.3
NOTICE FOR APPEARANCE OF RESPONDENT/ COMPLAINANT
M/s. Bharat Petroleum Corporation Limited and 2 others have preferred this Appeal against the Order passed by the Hon'ble District Consumer Disputes Redressal Forum - Karimnagar, in CC No.84 of 2018. That after filing the said appeal notices were issued several times and the said notices to Respondent/ Complainant got returned as "Addressee left". The above Appeal came up for hearing on 19.03.24 and the Hon'ble State Commission in the course of hearing directed the Appellants to give notice to Respondent/ Complainant by way of paper publication and the details of the Respondent/ Complainant are mentioned herein as follows: MD. Abduladdin, S/o. Noorudin Occ: Employee, H.No. 6-3-370/1, Durgamma Gadda, Karimnagar District-505001. Please take personal notice that I have therefore instructions to call upon you to Hon'ble State Commission, Hyderabad in FIRST APPEAL NO. 250 OF 2021 IN CC NO. 101 OF 2018, before the Hon'ble State Consumer Commission, Hyderabad on 27th May, 2024 at 10.30 AM without fail and appear through counsel or in person. Please note that if you fail to comply with this notice the Hon'ble Commission will act you exparte and proceed with hearing. Date: 03.05.2024, Place: Hyderabad Vikram Chandra Puttapaga, Rep D Narendar Naik, Advocate for Appellants / Opp Party No.1, 2 & 4. Mob: 9160876539

BEFORE THE HON'BLE STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION, TELANGANA STATE, AT HYDERABAD
FIRST APPEAL NO. 295 OF 2021
IN
CC NO. 100 OF 2018
Between: M/s. Bharat Petroleum Corporation Limited and 2 others ... Petitioner / Appellant / Opposite Party No.1, 2 and 4 Vs. (1) B Tirupathi ... Respondent / Complainant (2) M/s. Nirmala Gas Agency ... Respondent/O.P No.3
NOTICE FOR APPEARANCE OF RESPONDENT/ COMPLAINANT
M/s. Bharat Petroleum Corporation Limited and 2 others have preferred this Appeal against the Order passed by the Hon'ble District Consumer Disputes Redressal Forum - Karimnagar, in CC No. 84 of 2018. That after filing the said appeal notices were issued several times and the said notices to Respondent/ Complainant got returned as "Addressee left". The above Appeal came up for hearing on 19.03.2024 and the Hon'ble State Commission in the course of hearing directed the Appellants to give notice to Respondent/ Complainant by way of paper publication and the details of the Respondent / Complainant are mentioned herein as follows: B Thirupathi, S/o. Lachaiah Occ: Employee, R/o. Near Pittala Ravi House, Ganesh Nagar, Karimnagar District - 505001. Please take personal notice that I have therefore instructions to call upon you to Hon'ble State Commission, Hyderabad in FIRST APPEAL NO. 295 OF 2021 IN CC NO. 100 OF 2018, before the Hon'ble State Consumer Commission, Hyderabad on 27th May 2024 at 10.30 AM without fail and appear through counsel or in person. Please note that if you fail to comply with this notice the Hon'ble Commission will act you exparte and proceed with hearing. Date: 03.05.2024, Place: Hyderabad. Vikram Chandra Puttapaga, Rep D Narendar Naik, Advocate for Appellants/Opp Party No.1, 2 & 4. Mob: 9160876539.

మరిన్ని వార్తలు
ntnews.com లో చూడగలర